# 'సర్వం బ్రహ్మామయం జగత్'

శాంతి అంతరించె సత్యంబు కరువయ్యె
ఆయుధముల ప్రీతి అధికమయ్యె
మనసె కారణంబు మహిని ఎపుడు
వినుడు భారతీయ వీరసుతుడ!

ప్రేమస్వరూపులారా!

భారతీయుడనగా కేవలం భారతదేశమునందు జన్మించినవాడు మాత్రమే కాదు. భారతీయసంస్కృతి తండ్రి, మరియు భారతదేశము తల్లి. ఈ తల్లిదండ్రులను విశ్వసించి, వీరిని ఆశ్రయించి జీవించినవాడే నిజమైన భారతీయుడు.

**ఏకత్వమే భారతీయ సంస్కృతికి పునాది**

ఈ పవిత్ర భారతదేశమందు అనేకమంది మహనీయులు ఆవిర్భవించి అనేక మార్గములను చూపించి భారతీయ సంస్కృతిని పెంపొందించారు. ఇట్టి పవిత్ర భారతదేశ సంస్కృతిని దేశమంతా వ్యాపింపజేసి శాశ్వతకీర్తిని ఆర్జించినవాడు శ్రీ ఆదిశంకరాచార్యుల వారు. ఆయన అద్వైతసిద్ధాంతమును అనేకవిధములుగా బోధించారు. రెండు శతాబ్దముల తరువాత భక్తి ప్రపత్తులనే మార్గమును బోధించి, భక్తిమార్గమును ప్రచారము చేశారు, శ్రీమద్రామానుజాచార్యులు. ఈ భక్తిప్రపత్తులను మనస్సు నందుంచుకొని అటూ ఇటూ చలించే భక్తులకు సరియైన మార్గమును బోధించే నిమిత్తమై మధ్వాచార్యులు వచ్చారు. ఈయనది ద్వైతసిద్ధాంతము. శ్రీ శంకరులవారు అద్వైతమును, రామానుజులవారు విశిష్టాద్వైతమును, మధ్వాచార్యుల వారు ద్వైతమును బోధించారు. అయితే, ఈ మూడింటియందు ఉండినటువంటి ఏకత్వము ఒక్కటే అని సర్వులూ నిర్ణయించారు. ఈ మూడింటి యందున్న ఏకత్వము ఆత్మతత్త్వము. శ్రీ శంకరులు తమ అద్వైతమునందు జీవబ్రహ్మముల ఐక్యతను ప్రబోధించారు. 'వస్త్రములు వేరువేరు అయినా దారము ఒక్కటే' అని చెప్పారు. రామానుజులవారు వస్త్రము ఒక్కటే అయినప్పటికీ అనేకవిధములుగా దానిని



srisathyasaivachanamrutam

ఉపయోగపెట్టుకొని ఆనందంగా అనుభవించవచ్చని తెలిపారు.

శృంగారములు వేరు, బంగారమొక్కటే
పశుల వన్నెలు వేరు, పాలు ఒక్కటే
జీవజంతులు వేరు, జీవుండు ఒక్కడే
జాతినీతులు వేరు, జన్మంబు ఒక్కటే

ఈ ముగ్గురి తత్త్వములందు మానవత్వము మాత్రము ఒక్కటే. శంకరాచార్యులవారు అద్వైతమును ప్రబోధిస్తూ, ప్రచారము చేస్తూ వచ్చారు. రామానుజాచార్యులవారు బింబము, ప్రతిబింబము రెండూ వేరువేరనే భావముతో వాటిని విడదీస్తూ వచ్చారు. దారము లేక వస్త్రము లేదు. బంగారు లేక నగలు కాలేదు. వేరువేరు పేర్లు నగలకు పెట్టినప్పటికీ వాటియందు గల బంగారు ఒక్కటే అని ముగ్గురు మాత్రం ఏకత్వంగానే అంగీకరిస్తూ వచ్చారు. అయినప్పటికీ ప్రపంచమునందు ఈ అద్వైతము, విశిష్టాద్వైతము మరియు ద్వైతము అనబడే ఈ మూడు తత్త్వములు భారతదేశమును అనేక అపోహలకు గురి చేశాయి. 'ఏకాత్మా సర్వభూతాంతరాత్మ' అనే ఉపనిషద్వాక్యమును తీసికొని శంకరులవారు ఒకే ఆత్మ అనేక రూపములలో అంతర్యామిగా ఉన్నదని బోధించారు. దీనికి కొన్ని ఉదాహరణలు కూడా చెబుతూ వచ్చారు. ఒక నగ తీసి 'ఈ నగ ఏమిటి?' అని అడిగారు. నగ పేరు తెలియదుగాని, నగ బంగారుతో చేయబడినదనే సమాధానం వచ్చింది. అయితే, శ్రీ రామానుజాచార్యుల వారు 'బంగారము ఒక్కటే కావచ్చుగాని, వేరు వేరు రూపములు ధరించి వచ్చాయి కాబట్టి, వాటిని వేరువేరుగానే భావించాలి', అని చెప్పారు. శ్రీ శంకరాచార్యులవారు 'ఏకం ఏవ అద్వితీయం బ్రహ్మ' అనే అద్వైత తత్త్వాన్ని బోధిస్తూ వచ్చారు. శ్రీ రామానుజులవారు 'ఇది సరియైనది కాదు. బింబము లేక ప్రతిబింబము ఏరీతిగా వస్తుంది? ఇది బింబ ప్రతిబింబములయొక్క ఏకత్వము' అని వివరిస్తూ విశిష్టాద్వైతమును ప్రచారము చేశారు. దీనికి ఇంకొక ఉదాహరణ కూడా చెప్పారు. చెఱకు ఉన్నది. దాని నుండి రసము తీశారు. 'చెఱకు రసము' అని పేరు పెట్టారు. కాని, ఈ రసముచేత అనేక తీపి పదార్థములు తయారు చేశారు. ఇక్కడ చెఱకు రసము ఒక్కటే కాని

sri sathyasai vachanamrutam

## తేదీ 20.10.2004 శ్రీవారి దివ్యబోధ

ఆ రసముతో తయారు చేసిన పదార్థములయొక్క స్వరూపములు వేరువేరుగా కనిపించాయి. రసము ఒక్కటే అయినా పదార్థములు వేరువేరుగా ఉన్నాయి. అయితే, ఏ పదార్థమును భుజించినా అన్నిటి యందు తీపి ఉన్నది. ఆనాటి నుండి నేటివరకు అద్వైతము, విశిష్టాద్వైతము, ద్వైతము అనే ఈ మూడు తత్త్వములపై వాదోపవాదములు జరుగుతూనే వస్తున్నాయి. కాని, నేటి విద్యార్థులు మాత్రం దేనినీ విశ్వసించక ఇవన్నీ కల్పితములని కొట్టిపారేస్తున్నారు. ఇప్పుడు ప్రపంచములో మనం ఎక్కడ చూసినా 'బ్రహ్మ సత్యం జగన్మిథ్య' అనే తత్త్వము గోచరమౌతున్నది. అదేవిధముగా, ఈ తీపియే నిత్యమైనది. ఆ తీపి నుండి వేరువేరు వస్తువులు తయారు చేయడంచేత వేరువేరు రూపనామములు ఏర్పడినాయి. కాని, శ్రీ శంకరాచార్యులవారు, రామానుజాచార్యులవారు, మధ్వాచార్యులవారు ముగ్గురూ దైవత్వాన్ని ఒక్కటిగానే బోధించారు. 'ఆత్మతత్త్వము ఒక్కటే' అని నొక్కిచెప్పారు. ఆ సత్యమే 'ఏకాత్మ సర్వభూతాంతరాత్మా', 'ఈశ్వరస్సర్వభూతానాం', 'ఈశావాస్యమిదం జగత్' అనే ఉపనిష ద్వాక్యములలో నిక్షిప్తమై ఉన్నది. ఆ ఆత్మ ఏరీతిగా ఉంటున్నది? అంతా ఎక్కడ చూసినా ఆత్మ స్వరూపముగానే ఉంటున్నది. పడే వర్షము ఒక్కటే, ప్రవహించే నీరు ఒక్కటే, దానిని ఆధారము చేసుకున్న ఇసుక ఒక్కటే. సర్వమూ బ్రహ్మమే. జగత్తులో ఏది చూసినా అంతా బ్రహ్మస్వరూపముగానే ఉంటున్నది. ఇంతటి మహోన్నతమైన తత్త్వమునకు ఇంగ్లీషులో 'డివైన్' (□□□□□□) అనే ఒక్క పేరు చెప్పి వదలిపెడుతున్నారు. దీనిని అనేకమంది 'డీప్ వైన్' (□□□□ □□□□) గా తీసుకుంటున్నారు. 'తీయని మత్తు పదార్థము' అని దీనికి అర్థము చెప్పారు. ఎవ్వరు ఏమి చెప్పినా తీపి మాత్రం ఒక్కటే. ఇట్టి ఏకత్వాన్ని తీసికొని అనాది కాలమునుండి భారతదేశమునందు ఈ సంస్కృతినే ప్రబోధిస్తూ వస్తున్నారు. ఎవ్వరు మనకు కనిపించినప్పటికీ సర్వులూ బ్రహ్మ స్వరూపులే! అయితే, ఇక్కడ ఒక సందేహమునకు ఆస్కారమున్నది. 'నేను మానవుడను, ఇది పశువు. పశువు, మానవుడు ఒక్కటేనా?' అని. నిశ్చయంగా ఒక్కటే! కాని, పశువుయొక్క ప్రవర్తన వేరు, నీ ప్రవర్తన వేరు. ఈ ప్రవర్తనలు పురస్కరించుకొని వేరువేరుగా భావిస్తున్నారుగాని, జీవతత్త్వము తీసుకుంటే రెండూ ఒక్కటే. భేదమునకు ఏమాత్రము అవకాశము లేదు. అన్నిటియందున్న ఆత్మతత్త్వము ఒక్కటే. 'సర్వం

sri sathyasai vachanamrutam

బ్రహ్మమయం జగత్'. ఈ తత్త్వాన్ని మనం చక్కగా విచారణ చేయాలి. 'ఇది తెల్లని వస్త్రము. ఇది కాషాయ వస్త్రము.' ఈవిధంగా వస్త్రముల రంగులు వేరువేరుగా కనిపించినప్పటికీ వస్త్రరూపములు ఒక్కటే. వస్త్రమునకు ఆధారమైన దారము ఒక్కటే. ఈ మూలాధారమైన వస్తువును మనం ఒక్కటిగా తీసుకోవాలి. ఈ మూలాధారమైన తత్త్వము ఒక్కటే అని మనం గ్రహించినప్పుడు అన్ని భేదములూ సమసి పోతాయి. బాలుడైనా, వృద్ధుడైనా అందరూ మానవత్వమును ధరించినవారే! ఈ వయో భేదములు, వస్తువాహనములయొక్క వికారస్వరూపములు తీసికొని మనం ఆకారాన్ని చెడగొట్టుతున్నాము. ఈ రూప నామములయందు మనకు గల భేదభావములవలన అనేక ఇక్కట్లకు గురి అవుతున్నాము. కనుక, ఈ ఆకార వికారములను మనం తీసుకో కూడదు. మూలాధారమైన తత్త్వమును పరిగణనలోకి తీసుకోవాలి.

**మూలాధారమైన వస్తువు ఒక్కటే**

ఈవిధమైన అద్వైతతత్త్వమును శ్రీ శంకరాచార్యులవారు తమ భజగోవింద శ్లోకములలో ఎంతో సులభంగా బోధిస్తూ వచ్చారు.

**భజగోవిందం భజగోవిందం**
**గోవిందం భజ మూఢమతే**
**సంప్రాప్తే సన్నిహితే కాలే**
**నహి నహి రక్షతి డుకృణ్ కరణే'**

జీవుడు పుడుతూ, గిడుతూ వేరువేరు దేహములు ధరిస్తున్నప్పటికీ దేహములోని ఆత్మ ఒక్కటే. ఆ ఆత్మయే చైతన్యశక్తిగా భాసిస్తుంది. అది దేహములో ఉన్నంతవరకూ దేహము చైతన్యవంతంగా కనిపిస్తుంది. ఆ చైతన్యము తొలగిన వెంటనే దేహము జడమైపోతుంది. దీనిని మనం తెలుసుకొనక 'పునరపి జననం పునరపి మరణం' – పుట్టటం, చావటం... ఇదే మన జీవితమని నిరుత్సాహ పడుతున్నాము. నిజం ఆలోచిస్తే, చావు, పుట్టుకలు రూపమునకు మాత్రమే ఉన్నవిగాని, ఆత్మతత్త్వమునకు లేవు. ఒక వేదాంతియైన కుమారుడు ఒకప్పుడు వేదాధ్యయనము చేస్తూ వచ్చాడు. ఆ పిల్లవాడు వేదమును అధ్యయనము

sri sathyasai vachanamrutam

చేయడం పూర్తయ్యేసరికి అతని తల్లికి నలభై సంవత్సరములు నిండాయి. ఆ తల్లి తన దేహమును వదలింది. అప్పుడు ఆ పిల్లవాడు చాలా బాధపడుతూ వచ్చాడు. 'అయ్యో, ఇంతకాలము నన్ను కంటిని రెప్పవలె కాపాడుతూ ఈనాడు నన్ను వదలిపోయావా తల్లీ!' అని బాధపడుతున్నాడు. అప్పుడతని గురువు వచ్చి, 'దేనిని నీవు తల్లిగా భావిస్తున్నావు? ఈ దేహమునా? ఈ వదలిన దేహముకొరకై నీవు విలపిస్తున్నావా? నిజానికి దేహము అక్కడే ఉన్నది కదా! నీవు ఎందుకు బాధపడుతున్నావు? అయితే, ఈ దేహము అక్కడ ఉన్నప్పటికీ దీనిలో చైతన్యశక్తి లేదు. ఈ చైతన్యశక్తియే నీ తల్లి. దేహాభిమానములు, దేహరూపములు మనకు తల్లిదండ్రులు కారు. కొంతకాలము దేహముతో సంబంధ బాంధవ్యము ఉంటుంది. కొంతకాలమైన తరువాత ఆ బాంధవ్యము తీరిపోతుంది' అని బోధించాడు. ఈవిధంగా మనము సత్యాన్ని గుర్తించి వర్తించినప్పుడు ఎన్ని రకములైన మార్పులో కలుగుతాయి. ఒకప్పుడు శంకరులవారు తన శిష్యులను వెంటబెట్టుకొని గంగా స్నానమునకు వెళుతున్నారు. దారిలో ఒక వృద్ధుడు 'డుకృణ్ కరణే..' అనే ఒక వ్యాకరణ శ్లోకమును వల్లెవేస్తూ కనిపించాడు. వృద్ధాప్యంలో కూడా పరమాత్మను గురించి చింతించడం మాని ప్రాపంచికమైన భుక్తివిద్యలకొరకు పాటుపడుతున్న అతనిని చూసి శంకరులవారు అతనికి గోవింద నామస్మరణయొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో భజ గోవింద శ్లోకాలు చెప్పారు. ఆయనతోపాటు ఆయన శిష్యులు కూడా కొన్ని శ్లోకాలు చెప్పారు. మానవుడు తన జీవయాత్రలో ఎదుర్కొంటున్న కష్టములు, దుఃఖములను గురించి వివరిస్తూ, సంసార సాగరమును సులభంగా దాటించే భగవత్కృపకొరకు పాటుపడమని ఉద్బోధిస్తూ ఈక్రింది శ్లోకము చెప్పారు –

పునరపి జననం పునరపి మరణం
పునరపి జననీ జఠరే శయనం
ఇహ సంసారే బహు దుస్తారే
కృపయా పారే పాహి మురారే ॥భజ॥

వస్తువులు వేరువేరుగా ఉంటున్నాయిగాని, మూలపదార్థము ఒక్కటిగానే ఉంటున్నదని అందరూ ప్రబోధిస్తూ వచ్చారు. మూలాధారమైన వస్తువు ఒక్కటే! ఈ రూపనామములు

sri sathyasai vachanamrutam

మనం ఆధారము చేసుకోకూడదు. రూపనామములు ఎన్నో మార్పులు చెందుతూ ఉంటాయి. ఈవిధంగా వేదాంత తత్త్వము చాలా సులభమైనది. అయినప్పటికీ కొందరు పెద్దలు అనేక రకములైన అర్థములతో పెద్దపెద్ద వాక్యములు ఉచ్చరిస్తూ దానికి కొంతవరకు అపార్థములు కల్పించారు. అలా కాకుండా అర్థములు తెలుసుకొని ఉచ్చరిస్తూ రావాలి. ఈవిధముగా శంకరులవారు అద్వైతమును, రామానుజులవారు విశిష్టాద్వైతమును బోధిస్తూ వచ్చారు

**బ్రహ్మతత్త్వము ఒక్కటే, రెండవ పదార్థమే లేదు**

ప్రేమస్వరూపులారా! విద్యార్థులారా! ఇంత గొప్ప వేదాంత తత్త్వమును మనము అల్పముగా భావించుకుంటున్నాము. నిజానికి వేదాంత తత్త్వము చాలా విశాలమైనది. ఈ విశాలమైన దానిని చాలా చిన్నదిగా తీసికొని దానిని పక్కకు నెట్టేస్తున్నారు. దీనికి ఎంత అర్థము చెప్పినా చాలదు. ఆదిశంకరులు భగవద్గీత, ఉపనిషత్తులు మరియు బ్రహ్మసూత్రములు గురించి భాష్యములు రచించారు. అదే ప్రస్థానత్రయంగా పేరు పొందింది. ఈ భగవద్గీత యొక్క తత్త్వమును ఇంకొక రకముగా తీసికొని వచ్చారు. ఏవిధంగా? ద్వైతముతో అద్వైతమును, అద్వైతముతో ద్వైతమును పోల్చుతూ వచ్చారు. అద్వైత ద్వైతములను రెండూ చేర్చి విశిష్టాద్వైతమును పోల్చారు. కట్టకడపటికి మూడింటి ఏకత్వమును అభివృద్ధి గావించుకుంటూ వచ్చారు. ఈ మూడింటియందున్న అంతరార్థము ఒక్కటేనని, అదే 'బ్రహ్మ సత్యం జగన్మిథ్య' అని బోధించారు. ఈ జగత్తంతా అనేక రూపనామములుగా కనిపిస్తున్నది. రూపనామములను చూచి మనం భ్రాంతి పొందకూడదు. వాటిని విసర్జించి అంతర్భూతమైన మూలాధారమును పట్టుకున్నప్పుడే సత్యమనేది గుర్తించడానికి వీలౌతుంది. 'తత్ త్వం అసి' అనగా, అది ఇదియే. అది ఇదే అయిపోయింది. అలాగే 'ప్రజ్ఞానం బ్రహ్మ'. ప్రజ్ఞాన మనేదే బ్రహ్మగా మారిపోయింది. 'అయమాత్మా బ్రహ్మ'. అనగా,□ □□ □□□□ □□□□□□□ ఈరకంగా పదములను ఎన్ని విధాలుగానో పోల్చుకుంటూ వచ్చారు. 'తత్ త్వం అసి' అన్నారు. అది నేనుగా ఉన్నాను. నేను దానిగానే ఉన్నాను. ఎట్లా ఉన్నావు? అది నేనే, నేను అదే. అలా అనుకున్నప్పుడు నేను

sri sathyasai vachanamrutam

అదే, అది నేనే. అన్నింటి యందు 'నేను, నేను' అనేది ఏకత్వముగా ఉంటూ వచ్చింది. ఆ 'నేను' అనే తత్త్వమే మనకు ప్రధానమైన అర్థము. కనుక, ఈ వాదోప వాదములలో పడి కాలమును వ్యర్థం చేయకండి. మీరు తెలుసుకో వలసినది బ్రహ్మ ఒక్కడే. అదే నేను. □□□ □□□ □□□? అని ఎవరైనా ప్రశ్నిస్తే 'నేను నేనే' . నేనే పదాన్ని, రూపాన్ని, నామాన్ని' అని చెప్పు. ఉదాహరణకు, □□□ □□□ □□□? (నీవెవరివి?) అని ఎవరైనా నిన్ను ప్రశ్నిస్తే, 'నేను ఫలానా' అని నీ పేరు చెప్పవద్దు. ఇది నీ దేహానికి పెట్టిన పేరు మాత్రమే. నీ నిజమైన పేరు 'నేను'. కాబట్టి, □□□ □□□ □□□? అనే ప్రశ్నకు □ □□ □ అని బదులు చెప్పాలి. అంతేకాదు. ఎవరిని ప్రశ్నించినా, ఈ 'నేనే' సమాధానంగా వస్తుంది. అందులోన '□'. ఇందులోన '□'. ఈవిధమైన ఏకత్వము రావడానికి కృషి చేయాలి.

విద్యార్థులారా! మీరు వాదోపవాదములలో పడి పవిత్రమైన అంతరార్థమును పోగొట్టుకోవద్దు. ఈ వేదాంతతత్త్వము అంతము లేనిది. ఎంత కాలము చర్చించినప్పటికీ దానికి అంతము లేదు. అందువలన, ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసినది 'ఐ యామ్ ఐ'. ఎంత కాలమైనా అదే □ □□ □, 'నేను నేనే'. ఈ ఏకత్వానికి అనేక రూపనామములు చేర్చుకొని దానిని అనేకరకములుగా పోల్చుకుంటూ వస్తున్నాము. ఇది సరికాదు. దీనికి వేరువేరు రూపనామములు పెట్టుకోకండి. బ్రహ్మతత్త్వం ఒక్కటే. బ్రహ్మ తత్త్వం ఏకమే. రెండవ పదార్థమే లేదు. 'నేను నేను కాదు' అనుకున్నప్పుడే అనేక రకాల ప్రశ్నలు వస్తుంటాయి.

**చివరకు మిగిలేది 'నేను' మాత్రమే**

విద్యార్థులారా! మీరు కట్టకడపటికి 'నేను' అనే ఒకే అర్థాన్ని మాత్రం నిర్ణయం చేసుకోవాలి. 'నేను బాలుడను', 'నేను యువ్వనుడను', 'నేను వృద్ధుడను', ఈవిధంగా వయోభేదములు పెట్టుకొని మీరు ఆలోచించకూడదు. ఉదాహరణకు, వృద్ధాప్యము – దాని తరువాత ఏమౌతుంది? ఏమౌతుందో ఎవరికీ తెలియదు. కనుక, వృద్ధత్వమునకు ఏమాత్రం అర్థం చెప్పలేము. బాల్యము, యౌవనము, వార్ధక్యము ఈవిధంగా మనం ఎన్ని పోల్చుకున్నా చివరకు అన్నిటిలోనూ 'నేను' మాత్రమే ఉంటుంది. ఆ మూలాధారమైన

srisathyasaivachanamrutam

## తేదీ 20.10.2004 శ్రీవారి దివ్యబోధ

'నేను'ను మాత్రం వదలకుండా చూసుకోవాలి. ఎక్కడికి పోయినా 'నేను నేనే'. ఎవరైనా వచ్చి నిన్ను అడుగుతుంటారు, 'ఎవరయ్యా నీవు?' అని. అందుకు నీవు చెప్పే సమాధానం 'నేను నేనే'. వానికి అర్థం కాకపోతే వానిని ఏమైనా చేసుకోనీ. అర్థము చేసుకోలేదని నీ అర్థాన్ని నీవు మరువవద్దు. ఏమైనా చెప్పుకోనీ, 'నేను నేనే'. ఈవిధముగా పోయినప్పుడు మీరు ఎంతైనా సాధిస్తారు. వేదాంతమును ఎన్ని రకాలుగానో బోధించడానికి అవకాశము ఉంటున్నాది. తరువాత, ఈ వేదాంతతత్త్వములో కొన్ని వేదాంతపదములకు ప్రత్యేక అర్థములు ఉంటున్నాయి. రేపటి దినము ఈ వేదాంత తత్త్వానికి తగిన అంతరార్థమును చెబుతాను.

**నేను సాయిని తెలియుము నిక్కముగను**
**మమత బాయుము యత్నముల్ మానుకొనుము**
**బాసె నాతోడి మీకు బాహ్య సంబంధమింక**
**కాదు నన్బట్ట ఎటువంటి ఘనునకైన**

అని 20.10.1940 తేదీన నేను చెప్పాను. అందువలన, 'స్వామి తన నిజతత్త్వాన్ని ఈ అక్టోబరు 20వ తేదీన చెప్పాడు' అని ఒక ప్రత్యేక దినముగా తీసికొని భక్తులు చాలా ఉత్సాహంగా పెద్ద పండుగ జరుపుకుంటున్నారు. ఈవిధముగా పుట్టిన దినము, మెట్టిన దినము అని మనం ప్రత్యేకంగా భావించుకోవలసిన అవసరము లేదు. ద్వాపర యుగములో ఒకసారి శ్రీకృష్ణుని అష్టమహిషులలో ఒకరైన రుక్మిణీ దేవి వచ్చి శ్రీకృష్ణునితో, 'స్వామీ, ఈనాడు నా పుట్టిన దినము. అందువలన మా ఇంటికి భోజనానికి రండి', అని కోరింది. ప్రక్కనే ఉన్న సత్యభామకు కోపం వచ్చింది. 'నీకు పుట్టిన దినమైతే నాకు మెట్టిన దినము. శ్రీకృష్ణుడు నాకు తాళి కట్టిన దినము కనుక, నా ఇంటికే రావాలి', అంది. ఈవిధముగా పుట్టిన దినము, మెట్టిన దినము ఇంత జగడాలకు కారణమైపోయింది. భగవంతుడైన శ్రీకృష్ణుడు మాత్రం తాను అన్నింటికినీ సిద్ధంగానే ఉన్నాడు. అందువలన, పుట్టిన దినము, మెట్టిన దినము అని ఏమాత్రము మీరు ప్రత్యేకంగా భావించకూడదు. సర్వులు భగవత్తత్త్వములోపల ఏకత్వమును గుర్తించాలి.

**శ్రీవారి దివ్యబోధ తేదీ 20.10.2004**

sri sathyasai vachanamrutam